387) దేవగాంధారి

ప॥ ఏపొద్దూ నీచేతలెల్లా యెదుటనే కానవచ్చీ। నీవు గానరాగా దాగేవిద్య నీదిగాక ॥

చ॥ పుట్టినమెకానకు బూరి మేయ నేరిపిరా। అట్టె పిల్లల బెట్ట నటు నేర్పిరా।
చుట్టి నీళ్ళున్నచోటు సోదించ నేరిపిరా। మట్టులేని దింతా నీమాయ యింతేకాక ॥

చ॥ తీవెలకు జుట్టి చుట్టి దిక్కుల బాక నేరిపిరా। తావుల దతికాలాన బూవ నేరిపిరా।
వేవేలుపకొమ్మలు పెన బెట్ట నేరిపిరా। యేవల జూచినా నీమహిమ లింతేగాక ॥

చ॥ కోరి పక్షులు కొరులు గూండ్లు పెట్ట నేరిపిరా। సారె జాతియ్యాహారాలచవి నేర్పిరా।
యీరీతి శ్రీవేంకటేశ యిన్నియు లోకములోన। చేరి నీవు సృష్టి యింతేకాక ॥